


## ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలు

### జన్మదిన వేడుకల్లో పలువురు ప్రశంసలు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జులై 05నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలో సమత సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైంసా ఏరియాల్ హాస్పిటల్ నందు పలువురు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ. సమత సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టామని అంబేద్కర్ వంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు విద్య వైద్య పరంగా స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మరెన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వపరంగా కూడా మద్దతు లభిస్తున్నందున బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన సుదర్శన్ ఎన్నో మంచి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్నారని. రాబోయే రోజుల్లో రాజకీయ రంగ ప్రవేశం చేసి మరెన్నో సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు ప్రస్తుతం చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్తున్నాయని ఇలాగే సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు ఆశీస్సులు పొందాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అభిమానులు స్వచ్ఛంద సంస్థ నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు ఆర్ అండ్ బి సమస్య...

### ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు, కామారెడ్డి కలెక్టర్కు భక్తుల మొర




కామారెడ్డి బ్యూరో జూలై 5 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తులు, సంగమేశ్వర, రాజరాజేశ్వర, రామ మందిరం, హనుమాన్ మందిరం, నవగ్రహాల మందిరాలకు, ఆర్ అండ్ బి శాఖతో సమస్య నెలకొందని, శుక్రవారం కలెక్టర్ కార్యాలయానికి ఎల్లారెడ్డిపల్లి, రైతులు, భక్తులు, ప్రజలు, కామారెడ్డి, ఎల్లారెడ్డి కి చెందిన ప్రజా ప్రతినిధులు కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి వచ్చమని మాజీ జెడ్పిటిసి కొండ హనుమాన్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి పురాతనమైన ఆలయాలను భక్తులు సందర్శించుకోకుండా ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యంతో ఆలయాలకు రోడ్డు మార్గం నిలిచిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం కోసం రావడం, శుక్రవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల గురుకులాల టెండర్లు ఉండడం, కామారెడ్డి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సమావేశం ఉండడం తో కామారెడ్డి జిల్లా కలెక్టర్ సమయం ఇవ్వకపోవడం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల ను అపాయింట్మెంట్ లేకపోవడంతో వారు పాత్రికేయులకు ప్రెస్ నోట్ ఇవ్వడం, దేవాదాయ శాఖ స్పందించి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు సంగమేశ్వర, రాజరాజేశ్వర, రామ్ మందిరం, హనుమాన్ మందిరం, నవగ్రహాల మందిరాలకు రోడ్డు సహకారం కల్పించాలని వారు పత్రిక ముఖంగా తెలిపినట్లు పేర్కొన్నారు, కలెక్టరేట్ ఈ కార్యాలయంలో రాజంపేట జడ్పిటిసి కొండ హనుమాన్లు, పోచ గౌడ్, ఎల్లా గౌడ్, రామకృష్ణయ్య, అంజా గౌడ్, పూల్యా, ప్రకాష్, రామా గౌడ్, పోతా గౌడ్, పోశయ్య, ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టి ఐ 2005 యాక్టును జిల్లాలోని 526 గ్రామపంచాయతీలో అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించిన ఆర్టీఐ సభ్యులు

కామారెడ్డి బ్యూరో జులై 5 వాయిస్ టుడే: సమాచార హక్కు చట్టం 2005 ను పగటి బంద్కు అమలు చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కామారెడ్డి జిల్లా ఆర్టిఐ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి( లోకల్ బాడీ) మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలోని, గ్రామ పంచాయతీ కార్యాలయాల లో మండల కేంద్రాలలో కనిపించని సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు, బోర్డులు ఉన్నా కూడా వాటిపైన పాత అధికారుల పేర్లు అలాగే కనిపిస్తున్నాయి నీ, కొత్త అధికారుల పేర్లు.. గ్రామాలలో మండలా కార్యాలలో సందర్శించిన సహ చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు, వెంటనే అధికారులు స్పందించి సమాచార హక్కు చట్టం 2005 పూర్తిస్థాయిలో అమలు చేయాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ)శ్రీనివాస్ రెడ్డి లిఖిత పూర్వకముగా ఫిర్యాదు చేశారు.స్పందించిన అదనపు కలెక్టర్ కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 వెంటనే బోర్డులు నిర్మించి ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయవలసిందిగా ఉత్తర్వులు క్రింది స్థాయి ఉద్యోగులకు జారీ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులను స్థానిక అదనపు కలెక్టర్ అభినందించారూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులు ముదాం శంకర్ పటేల్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్,, జిల్లా సలహాదారులు ఈక శ్రీనివాస్,అన్వర్ గౌరీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జెడ్పి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో జూలై 5 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలో లోకల్ బాడీ, సర్పంచులు, ఎంపీటీసీ జెడ్పీటీసీల పదవి కాలం ముగిసింది. అందులో భాగంగా కామారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆశిష్ సంగ్వాన్ జిల్లా కలెక్టర్ కు జడ్పీ సీఈవో చందర్ నాయక్ స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, గంగా ప్రసాద్, జడ్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మగాళ్లు అయితే గాంధీభవన్‌ను టచ్ చేయాలి

**తెలంగాణా సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చి**

**కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేయించి చెడ్డీల మీద ఉరికిస్తా**

**నర్సంపేటలో పీకలేనోడు ఇక్కడి వచ్చి పీకుతాడా ?**

**అధికార దాహంతో భూకబ్జా చేసారు**

**అనుమతిలేని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ని తొలగిస్తాం.. చర్చకు సిద్ధమా?**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారు కదా మీరు మగాళ్లు అయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. గురువారం బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణా సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చి ఇవాళ కొత్తగా పాఠాలు చెబుతూ నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని నాయిని మండిపడ్డారు.

ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని హెచ్చరించారు. దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతానని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా? అని ఎద్దేవాచేశారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. తాను వాళ్ల లాగా గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని అధారాలు ఉన్నాయని, ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న స్థలం ఇస్తే వారు మార్పు కోసం ప్రభుత్వానికి లెటర్ పెట్టారు కానీ ప్రభుత్వం అక్కడ కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వం 28 జిల్లాల్లో ప్రతి ఒక జిల్లాకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ఎకరం భూమి పార్టీ కార్యలయలకి కేటాయించాలని జి.ఓ ఇష్యూ చేసింది. అయితే వారికి హన్మకొండలో ప్రెస్ క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయిస్తే ఇక్కడ వద్దని, వాస్తుకు లేదని ప్రారంభోత్సవానికి ఒక రోజు ఆ స్థలాన్ని వదిలేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా పెట్టి భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారని, ఇంకో విచిత్రమేమిటంటే హన్మకొండలో ప్రెస్ క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయించిన సర్వే నెంబర్ వీరు కబ్జా చేసిన ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ ఒకటేనని నాయిని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ నిర్మించిన పార్టీ ఆఫీస్ స్థలం పార్క్ కోసం కేటాయించిన స్థలమని, సుప్రీమ్ కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం పార్క్ స్థలంలో ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. కాని బిఆర్ఎస్ నాయకులు మాత్రం అది పార్క్ ల్యాండ్ కాదు ఓపెన్ ల్యాండ్ అంటూ పార్టీ కార్యలయాన్ని నిర్మించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇప్పటివరకు ఇంటి నెంబరు, విద్యుత్ డిపార్టుమెంట్ నెంబర్ లేకుండా కరెంట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఇంతవరకు ప్రాపర్టీ టాక్స్ కట్టలేదు, కరంట్ బిల్లు కట్టలేదని నాయిని తెలిపారు.

అధికార దాహంతో ఏది చేసిన నడుస్తుంది చెల్లుతుందని అనుకున్నారు భూకబ్జా చేసారని, గురువారం ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యేలను అడుగుతున్నా మీరు గాలిలో బాణాలు వేసుకుంటూ గాంధీ భవన్ ధ్వంసం చేస్తాం అనడం సరికాదని ఎమ్మెల్యే నాయిని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు బిఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు కదా మీరు నీతి నిజాయితి ఉన్నవారైతే పార్టీ కార్యాలయానికి కావలసిన అనుమతి పత్రాలు ఎందుకు చూపెట్టడం లేదని ప్రశ్నించారు. అనైతిక కట్టడం కాబట్టే వారు మున్సిపల్ కార్పోరేషన్ వారు ఇచ్చిన నోటిసులకు సమాధానం చెప్పలేక పోతున్నారని మండిపడ్డారు. కరెంటు మీటరు లేదని, ఇంటి నెంబర్ కూడా లేదని ఇవి నిజాలు కావో లేదో వాళ్లదగ్గర ప్రూఫ్ లు ఉంటే తీసుకురావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. బిఆర్ఎస్ కార్యాలయం అనైతికంగా కట్టారు కాబట్టి దాన్ని ఖచ్చితంగా కూలగొడుతాం.. మీరు కట్టింది నైతికంగా అయితే దమ్ముంటే చర్చకు రండి నేను వస్తా అదే మీరు కట్టిన బిఆర్ఎస్ కార్యాలయం ముందు కూర్చుంటా.. కబ్జా చేసిన స్థలం కాబట్టి మీలో దమ్ము ధైర్యం ఉండదన్నారు నాయిని. అనుమతి లేకుండా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ని తొలగిస్తాం అని నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పిసిసి సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, గుంటి శ్రీనివాస్, ఇనుగాల మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబుబాకర్, పుప్పల ప్రభాకర్, తాడిశెట్టి విద్యా సాగర్, వీరగంటి రవీందర్, మాధవి రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, పల్లకొండ సతీష్ గుంటి స్వప్న, నాయకులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, రహీమున్నీసా బేగం, తాళ్ళపల్లి మేరీ, ఇప్ప శ్రీకాంత్, పల్లె రాహుల్ రెడ్డి, సయ్యద్ అజ్గర్, తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లకు వార్నింగ్..!

**- కుంటి సాకులు చెప్తే సాగదు కలెక్టర్...**

**- జీరో శాతం ఉన్న రైస్ మిల్లర్ నుండి ధాన్యాన్ని లిఫ్ట్ చేయండి....**

**- సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్...**

కామారెడ్డి బ్యూరో జులై 5 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో కలెక్టర్ శుక్రవారం రైస్ మిల్లర్లకు వార్నింగ్ ఇచ్చారు. కుంటి సాకులు చెప్పొద్దని, జీరో శాతం ఉన్న రైస్ మిల్లర్లకు నోటీసులు ఇవ్వాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గడువు లోగా ఎఫ్ సి ఐ కి ఇయ్యని రైస్ మిల్లులను డిపార్టరుగా పరిగణించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు మూడు రైస్ మిల్లులకు ఒక్కరే యజమాని కావడం, కుంటి సాకుగా రైస్ మిల్లు రిపేరు ఉందని చెప్పడంపై ఆయన విషయం వ్యక్తం చేశారు. నిజాంబాద్ జిల్లాలో 40% పైగా రికవరీ ఉంటే, కామారెడ్డి జిల్లాలో 20% పైగా ఉందని రైస్ మిల్లలను ప్రశ్నించారు, దోమకొండ కన్నమ్మ రైస్ మిల్, మాచారెడ్డి బాలాజీ రైస్ మిల్ యజమాని ఒకరే కావడం పై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు, బాలాజీ, కన్నమ్మ, రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ తడబడుతూ సమాధానం ఇవ్వడం పై ఆయన తీవ్రంగా పరిగణించారు, రెకమండ్ చేసింది ఎవరు అని ప్రశ్నించారు. చిన్న మల్లారెడ్డి, దోమకొండ, మాచారెడ్డి, జుక్కల్, బొంపల్లి, సదాశివనగర్, సిరిసిల్ల రోడ్ కామారెడ్డి, తదితర రైస్ మిల్లులపై నిఘా ఉంచాలని సివిల్ సప్ల డిప్యూటీ తాసిల్దార్ కిష్టయ్యను ఆదేశించారు. రైస్ మిల్లుల యజమానులు చెప్పిన సమాధానం సరే అయింది కాదని మాట్లాడుతూ సంబంధిత రైస్ మిల్లులకు నోటీసులు డిఫాల్ట్ గా పరిగణించాలని సివిల్ సప్లై అధికారులను ఆయన ఆదేశించారు.

## రాత్రి వేళ నగరంలో కదం తొక్కిక పోలీస్ కమిషనర్



వరంగల్ (వాయిస్ టుడే) జూలై 5 : వరంగల్లో శాంతి భద్రత ల పరిరక్షణ లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో కమిషనరేట్ పోలీసులు హనుమకొండ, వరంగల్ లోని ప్రధాన ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ పెట్రోలింగ్ లో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం స్వయంగా పోలీస్ అధికారులు సిబ్బంది తో కల్సి మండిబజార్ లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గడువు లోపు వ్యాపార సంస్థలు మూసివేయాల్సిందిగా పోలీస్ అధికారులు వ్యాపారస్తులకు సూచించారు. అలాగే రాత్రి సమయాల్లో పోకిరిలతో పాటు నేరస్తులను నియంత్రయించేందుకు గాను ఇక పై నగరంలో ముమ్మరంగా పోలీసులు పెట్రోలింగ్, వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## పాఠశాల విద్యార్థులక టీషర్ట్ ల పంపిణీ

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: కాజీపేట మండలంలోని దర్గా పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి.సతీష్ పాల్ వారి సతీమణి జ్యోతికళ నాల్గవ వర్థంతి సందర్భంగా 6,7,8 తరగతుల విద్యార్థులు 120 మందికి 30వేల రూపాయలు టీ షర్ట్స్ లను హనుమకొండ డిఇఓ డి.చలపతిరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్. ఎం.ఎం.స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేసిన సమావేశంలో డిఇఓ చలపతిరావు మాట్లాడుతూ దాతృత్వ భావంతో ఉపాధ్యాయులు సతీష్ పాల్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు టీషర్ట్స్ డొనేట్ చేయడం అభినందనీయ మని.. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇలాంటి దాతలు సమకూర్చే సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ రాధ, ఉపాధ్యాయుడు సతీష్ పాల్ కుటుంబసభ్యులు షోబాబు, శిల్ప, సువర్ణరుత్, రేషల్ రుత్, స్టాఫ్ సెక్రటరి కటుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు యం.సుమలత, బి.సునీత, ఎన్.రాజు, బి.సరోజ, వేణుగోపాల్ రెడ్డి, టి.రాంగోపాల్, యం.డి.శంషుద్దీన్, వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## భక్తుడు – బిచ్చగాడు – దేవుడు...!

– ఒక ఊళ్ళో గుడి ఎదురుగా కూచుని ఓ గుడ్డి వాడు అడుక్కుంటూ ఉండేవాడు.

చెట్టు నీడనే విశ్రాంతి పొందుతూ కాలక్షేపం చేసేవాడు.

రోజూ ఓ భక్తుడు గుడిని సందర్శించి, తిరిగి వెళ్ళే సమయంలో ఈ బిచ్చగాడి పాత్రలో ఓ నాణెం వేసేవాడు.

ఆ భక్తుడి నడక చప్పుడు, అతడు నాణేన్ని వేసినప్పుడు అయ్యే శబ్దం బిచ్చగాడికి స్పష్టంగా ఎరుకే.

ఈ భక్తుడికి, ఆ భిక్షగాడికి మధ్య ఏదో తెలియని అనుబంధం ఏర్పడింది......

– బిచ్చగాడు బాగా ముసలివాడై పోయాడు.

చివరి క్షణాలు సమీపించాయని అతడికి అనిపించింది.

తను అభిమానం పెంచుకున్న ఆ భక్తునితో తన మనసులోని ఆఖరి కోరికను విన్నవించాడు.

తను దేహం చాలించిన తర్వాత, తను నివాసమున్న స్థలం లోనే ఆ దేహాన్ని సమాధి చేయాలని కోరాడు.

భక్తుడు సరేనన్నాడు.

ఆ ఘడియ రానే వచ్చింది.

– బిచ్చగాడు తుది శ్వాస విడిచాడు. .....

భక్తుడు అతడడిగిన స్థలంలోనే గొయ్యి తవ్వసాగాడు.

ఆశ్చర్యం ......! దాని నుండి నిధి బయటపడింది.

వెండి, బంగారు నాణేలు దానిలో ఉన్నాయి.

అవన్నీ అతడి సొంతమయ్యాయి.....

మృతి చెందిన బిచ్చగాడు స్వర్గానికి చేరుకున్నాడు.

అక్కడ అతడికి ఈ సంగతి తెలిసింది. జరిగిన దానికి సంతోషపడ్డాడు.

కానీ, ఒక సందేహం అతడిని పీడించింది.

నిధి మీదే కూచున్నాను కానీ జీవితమంతా అడుక్కుంటూ బిచ్చగాడి గానే ఉండిపోయాను.

– దారిన పోయే దానయ్య కోటీశ్వరుడు అయ్యాడు. ఏమిటయ్యా ఇది!

అని దేవుణ్ణి ప్రశ్నించాడు. ......

అతడికి దేవుడు సమాధానం చెబుతూ.....నీ జీవితమంతా భగవంతుని సన్నిధిలోనే కూచుని, భగవన్నామాన్నే ఉచ్చరిస్తూ గడిపావు.

అందుకే నీకు స్వర్గప్రాప్తి కలిగింది.

అతడు రోజూ భగవత్సేవ చేస్తూ, నీకు యదా శక్తిగా తనకు చేతనైనంత దానం చేశాడు.

నీ కోరికను తీర్చేందుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు.

అందుకే అతనికి సిరిసంపదలు లభించాయి అన్నాడు దేవుడు.

వ్యక్తి తనలో నిక్షిప్తమైన అనంత చైతన్య శక్తిని గుర్తించలేక దానిని విస్మరించి, గుడ్డి వాడిలా బయటే ఏదో ఉందని పరిభ్రమించడం ఆగాలి.

తప్పక అంతర్ముఖుడు కావాలి.....!



**సేకరణ.....**
**ముదాం శంకర్ పటేల్**
**సెల్ 9666687781**
**కామారెడ్డి 503111**